సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
గురువారం
12 సెప్టెంబర్ 2024
పేజీలు: 02




## కౌశిక్ రెడ్డి నువ్వే బచ్చా గాడివి, బ్రోకర్ నా కొడుకువి

### ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరారు. గాంధీ ఇంటికి వచ్చి బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం అంటూ పాడి కౌశిక్ రెడ్డి వాఖ్యలు చేశారు. దీనిపై స్పందించిన గాంధీ మాట్లాడుతూ.. "నువ్వు 11 గంటలకు వస్తానన్నావు రాకుంటే నేను నీ ఇంటికి 12 గంటలకు వస్తా ... నా ఇంటి వద్ద పోలీసు బందోబస్తు అవసరం లేదు.. నీ దమ్ము ఏంటో మా దమ్ము ఏంటో తేల్చుకుందాం" అంటూ అరికెపూడి గాంధీ సవాల్ చేశారు. కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీని భ్రష్టు పట్టించారని, కాంగ్రెస్ నుంచి కొంతమందిని తీసుకువచ్చి బీఆర్ఎస్‌లో చేరుస్తానని చెప్పిన బ్రోకర్‌వని దుయ్యబట్టారు. ఇది బీఆర్ఎస్‌కు తనకు జరుగుతున్న యుద్ధం కాదని, కౌశిక్ రెడ్డికి తనకు జరుగుతున్న యుద్ధమని.. తేల్చుకుందాం రావాలంటూ గాంధీ మరోసారి కౌశిక్ రెడ్డికి సవాల్ చేశారు.

## హార్రర్ సినిమాకు పూజా గ్రీన్ సిగ్నల్?

ఇటీవల హార్రర్ చిత్రాలకు హీరోయిన్లు ఠక్కున ఓకే చెప్పేస్తున్నారు. హార్రర్ జోనర్ సినిమాలు మినిమం గ్యారెంటీగా నిలవడమే గాక.. కథ బాగుంటే మంచి హిట్‌లుగా కూడా నిలుస్తున్నాయి. దీనికి రీసెంట్ ఎగ్జాంపుల్‌గా బాలీవుడ్‌లో వచ్చిన 'స్త్రీ-2' నిలిచింది. ఇక దక్షిణాదిన 'కాంచన' లాంటి హార్రర్ సిరీస్ సినిమాలకు ఎలాంటి హైప్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు రాఘవ లారెన్స్ మరోసారి 'కాంచన-4' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడట. ఈ సినిమాలో నటించేందుకు పూజా హెగ్డేను సంప్రదించగా, ఆమె ఓకే చెప్పినట్లుగా సినీ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అసలే మంచి క్రేజ్ ఉన్న సీక్వెన్స్ మూవీ.. అందులో నటిస్తే ఖచ్చితంగా మంచి కమ్ బ్యాక్ ఇవ్వొచ్చని పూజా భావిస్తుంది. మరి ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో తెలియాలంటే ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.




## లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు.. నిఫ్టీ @25,000

దేశీయ మార్కెట్ సూచీలు గురువారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 447 పాయింట్లు పెరిగి 81,973 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 144.20 పాయింట్లు పెరిగి 25,057 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.97 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, హిందాల్కో, శ్రీరామ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఓఎన్‌జీసీ, అదానీ పోర్ట్స్ , ఎస్‌బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఏషియన్ పెయింట్స్, నెస్లే, టాటా మోటార్స్, ఎంఅండ్ఎం, హెచ్‌యూఎల్, ఐసీఐసీ షేర్లు నష్టాల్లో ఉన్నాయి.





## నటి హేమకి మళ్ళీ షాక్..

బెంగళూరు రేవ్ పార్టీ సంఘటన నటి హేమని వదిలిపెట్టడం లేదు. హేమ జైలు నుంచి బెయిల్‌పై బయటకి వచ్చింది. ఈ వివాదం కాస్త సద్దుమణిగింది. మా అసోసియేషన్ కూడా నటి హేమపై ఉన్న సస్పెన్షన్ ని ఎత్తివేసింది. ఇక అంతా ఓకె.. హేమకి డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఊరట లభించినట్లే అని అంతా అనుకున్నారు. కానీ తాజాగా బెంగళూరు పోలీసులు దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చారు. బెంగళూరు రేవ్ పార్టీ వ్యవహారంపై పోలీసులు తాజాగా ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అందులో నటి హేమ తో పాటు మొత్తం 88 మందిని నిందితులుగా పేర్కొన్నారు. హేమకి ఊహించని షాక్ ఇస్తూ ఆమె డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు ఛార్జ్ షీట్ లో పేర్కొన్నారు. దీనివల్ల హేమకి మరిన్ని చిక్కులు తప్పేలా లేవు. మొత్తం 1000కి పైగా పేజీలతో పోలీసులు ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు. హేమ వాడిన డ్రగ్స్ గురించి కూడా పోలీసులు ఛార్జ్ షీట్ లో ప్రస్తావించారు. ఆమె ఎండీఎంఏ డ్రగ్స్ వాడినట్లు నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. ఎండీపీఎస్ సెక్షన్ 27 కింద హేమపై పోలీసులు కేసు నమోదు చేశారు. హేమ రేవ్ పార్టీలో పాల్గొనడం, డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు నిర్ధారించడం, ఆమె అరెస్ట్ కావడం లాంటి వ్యవహారాలతో మా అసోసియేషన్ కఠిన నిర్ణయం తీసుకుంది. హేమ మా సభ్యత్వాన్ని తొలగిస్తూ సస్పెన్షన్ విధించిన సంగతి తెలిసిందే. అయితే హేమ బెయిల్‌పై విడుదల అయ్యాక తాను నిర్దోషిని అంటూ పలు మీడియా ఇంటర్వ్యూలలో పేర్కొంది. దీనితో మా అసోసియేషన్ ఆమెపై సస్పెన్షన్ ఎత్తివేసింది. ఇప్పుడు మళ్ళీ హేమపై ఛార్జ్ షీట్ దాఖలు కావడంతో మా అసోసియేషన్ నిర్ణయం ఎలా ఉండబోతోంది అనేది ఆసక్తిగా మారింది.

**రేవ్ పార్టీ ఛార్జ్‌షీట్ పై స్పందించిన నటి హేమ**

బెంగళూరు రేవ్ పార్టీలో నటి పాల్గొన్నారని, డ్రగ్స్ సేవించారని బెంగళూరు పోలీసులు ఛార్జ్‌షీట్ లో పేర్కొనడంపై ఆమె స్పందించారు. 'నేను డ్రగ్స్ తీసుకోలేదు. తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం. అసలు నేను బ్లడ్ శాంపిల్సే ఇవ్వలేదు. అలాంటప్పుడు డ్రగ్స్ తీసుకున్నట్లు ఎలా నిర్ధారిస్తారు' అని ఓ మీడియా చానల్ తో తెలిపారు.




### కొలిక్కిరాని ఆర్‌జీ కర్ ఆస్పత్రి వివాదం..

## జూనియర్ డాక్టర్ల డిమాండ్లను తిరస్కరించిన బెంగాల్ సర్కార్

కోల్‌కతా డాక్టర్‌పై అత్యాచారం, హత్య పై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది.. అయితే.. నెల రోజులు దాటినా కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో పరిస్థితులు కుదటపడటం లేదు. నిరసనకు దిగిన జూనియర్ డాక్టర్లు సుప్రీంకోర్టు చెప్పినా విధుల్లోకి చేరడం లేదు. చర్చలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తే దానికి వారి కొన్ని షరతులు విధించారు. నిన్న సాయంత్రం చర్చలకు బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జూనియర్ డాక్టర్లను ఆహ్వానించారు. ఈమెయిల్ ద్వారా వారికి చర్చలకు ఆహ్వానం పంపారు. అయితే ఈ చర్చల్లో సీఎం మమతా బెనర్జీ సమక్షంలో జరగాలని, ఆ చర్చలను లైవ్ టెలికాస్ట్ చేయాలని జూనియర్ డాక్టర్లు ప్రభుత్వాన్ని కోరారు. అంతే కాదు బెంగాల్‌లోని వివిధ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులకు చెందిన కనీసం 30 మంది ప్రతినిధులను ఈ చర్చల్లో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని జూనియర్ డాక్టర్లు కోరారు.జూనియర్ డాక్టర్ల షరతులను బెంగాల్ సర్కారు తిరస్కరించింది. స్వేచ్ఛగా చర్చలు నిర్వహించేందుకు తాము సిద్ధమని, కాని ముందస్తు షరతులు పెడితే సుహృద్భావ వాతావరణం ఉండదని బెంగాల్ ప్రభుత్వం ప్రకటించింది. అదే సమయంలో కొంత మంది టీఎంసీ నేతలు జూనియర్ డాక్టర్ల తీరును తప్పుబట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించని జూనియర్ డాక్టర్లు దేశ వ్యతిరేకులను విమర్శించారు. న్యాయం కావాలన్న డిమాండ్ సహేతుకమైనదే అంటునే ముందు సీబీఐ విచారణ పూర్తి కావాలని టీఎంసీ నేతలంటున్నారు.మరో వైపు ఆగస్టు తొమ్మిదిన చనిపోయిన డాక్టరుకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కోల్‌కతాలో నిరసనలు కొనసాగిస్తూనే ఉంది. వైద్య విద్యార్థికి న్యాయం జరిగేంత వరకు తమ నిరసనలు ఆపబోమని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఈ ప్రతిష్ఠంభనను తొలగించేందుకు బెంగాల్ సర్కారు ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. నిరసనకు దిగిన డాక్టర్లపై కఠిన చర్య తీసుకునే ఆలోచనేది లేదని బెంగాల్ సర్కారు సంకేతాలు పంపింది. అదే సమయంలో జూనియర్ డాక్టర్ల తిరస్కార ధోరణిని సుప్రీంకోర్టుకు నివేదించనుంది. దానిపై సుప్రీంకోర్టు ఎలా స్పందిస్తుందానే దాన్ని బట్టు ముందడుగు వేయాలనే ఆలోచనలో బెంగాల్ సర్కారు ఉంది. కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగా కోల్‌కతాలోని సందీప్ ఘోష్‌కు చెందిన రెండు నివాసాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఇందులో ఒక ఇంట్లో ఆయన తండ్రి సత్యప్రకాశ్ ఘోష్ ఉంటున్నారు. ఆ ఇంటి పరిస్థితి చూస్తుంటే అందులో ఎవరూ ఉంటున్నట్టు కనిపించడం లేదు. ఆర్‌జీ కర్ ఆస్పత్రికి వైద్యపరికరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్ నివాసంలోనూ ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు.

## కేసీఆర్ రైతును రాజు చేస్తే.. రేవంత్ రైతు ప్రాణాలను తీస్తున్నాడు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




అధికార కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. రుణమాఫీ కాలేదని కొందరు.. రైతు భరోసా అందక ఇంకొందరు అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా మారినా.. కాంగ్రెస్ సర్కార్ మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ రైతును రాజు చేస్తే.. ఈ కాంగ్రెస్ సర్కార్ అన్నదాతల ప్రాణాలను తీస్తుందంటూ ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ బోగస్.. రైతు భరోసా కూడా బోగస్ అంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు.

**మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిను ఏం చేయాలి..?**

ముఖ్యమంత్రి చేసిన తీరని ద్రోహానికి ఇంకా ఎంతమంది రైతులు ప్రాణాలను బలిపెట్టాలి..? ఏకకాలంలో అందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ అని ఇచ్చిన మాటతప్పిన సీఎంను ఏం చేయాలి..? డిసెంబర్‌లో పెట్టిన డెడ్ లైన్ సెప్టెంబర్ దాటినా అమలుకాకపోతే దగాపడ్డ అన్నదాతలు ఇంకా ఎవరికి చెప్పుకోవాలి..? రూ. 49,500 వేల కోట్ల రుణమాఫీలో పావుశాతం కూడా చేయకుండా చేతులెత్తేసినందుకు రైతన్నలకు క్షమాపణలు చెప్పాలి రేవంత్ సర్కార్. ఇంకెంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే మీ కళ్ళు చల్లారుతాయి? రేవంత్ రెడ్డి ఢిల్లీ యాత్రలు చేయటం కాదు రాష్ట్రం లో ఏం జరుగుతుందో చూడు.. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు.. ధైర్యంగా ఉండాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## పొదుపు మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలు

రాష్ట్రంలోని పొదుపు సంఘాల మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నిన్న జనగామ జిల్లా పాలకుర్తిలో ఓ మహిళకు ఆటోను పంపిణీ చేశారు. పొదుపు సభ్యురాలు లేదా ఆమె కుటుంబంలో లైసెన్స్ ఉన్న వ్యక్తికి ఈ వాహనాన్ని ఇస్తారు. స్త్రీనిధి రుణం నుంచి వాహనాన్ని కొనుగోలు చేస్తారు. ఈ రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆటోలకు ఛార్జింగ్ పాయింట్ల కోసం అధ్యయనం చేస్తున్నారు.



## ఓటీటీలోకి వచ్చేసిన ఆయ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ బావమరిదిగా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు నార్నే నితిన్ హీరోగా నయన్ సారిక హీరోయిన్ గా దర్శకుడు అంజి కే మణిపుత్ర తెరకెక్కించిన యూత్ ఫుల్ ఎంటర్టైనర్ చిత్రమే "ఆయ్". మరి గోదావరి జిల్లా నేపథ్యంలో తెరకెక్కి వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అయ్యి సాలిడ్ వసూళ్లతో మేకర్స్ కి లాభాలు కూడా తెచ్చి పెట్టింది. అయితే ఈ సినిమా ఓటీటీ ఎంట్రీ కోసం చూస్తున్న ఆడియెన్స్ కి అయితే ఫైనల్ గా గుడ్ న్యూస్ వచ్చేసింది అని చెప్పాలి. నేటి నుంచి దిగ్గజ స్ట్రీమింగ్ యాప్ నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులోకి వచ్చేసింది. ఒక్క హిందీ మినహా మిగతా పాన్ సౌత్ భాషల్లో అయితే ఈ చిత్రం నేటి నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి ఈ చిత్రాన్ని చూడాలి అనుకునే వారు నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమ్ చేయవచ్చు. ఇక ఈ చిత్రానికి రామ్ మిర్యాల సంగీతం అందించగా బన్నీ వాసు నిర్మాణం వహించారు.




## ఓటీటీలో మిస్టర్ బచ్చన్

మాస్ రాజా రవితేజ రీసెంట్ మూవీ 'మిస్టర్ బచ్చన్' మంచి అంచనాల మధ్య ఆగస్టు 15న థియేటర్లలో రిలీజ్ అయ్యింది. దర్శకుడు హరీష్ శంకర్‌తో రవితేజ మూడో సినిమా కావడంతో ఈ మూవీపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. దీనికి తగ్గట్టుగానే టీజర్, ట్రైలర్, సాంగ్స్ కూడా ఉండటంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూశారు. కట్ చేస్తే.. ఆగస్టు 15న సినిమా రిలీజ్ తొలి ఆటకే ఈ చిత్రానికి నెగెటివ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ప్రేక్షకాదరణ పొందడంలో ఫెయిల్ అయ్యింది. కొన్ని అంశాలు బాగున్నా, సినిమాను ప్రేక్షకులు పూర్తిగా ఎంజాయ్ చేయలేకపోయారు. దీంతో ఈ సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. అయితే, ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు సిద్ధమైంది.




## ఓటీటీలో కమిటీ కుర్రోళ్ళు

రీసెంట్ గా మన తెలుగు సినిమా దగ్గర వచ్చి సూపర్ హిట్ అయ్యిన చిత్రాల్లో ఓ చిన్న చిత్రం "కమిటీ కుర్రోళ్ళు" కూడా ఒకటి. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాధ్ వర్మ, ప్రసాద్ బెహరా, మణికంఠ పరసు, లోకేష్ కుమార్ పరిమి, శ్యామ్ కళ్యాణ్ తదితర యువ నటీనటులతో దర్శకుడు యదు వంశీ తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్స్ లో సూపర్ హిట్ అయ్యి అదరగొట్టింది. మరి ఈ సినిమా ఇప్పుడు ఫైనల్ గా ఓటీటీ లోకి వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు మన తెలుగు స్ట్రీమింగ్ యాప్ ఈటీవీ విన్ వారు సొంతం చేసుకోగా ఇప్పుడు నేటి నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి ఈ చిత్రాన్ని చూడాలి అనుకునేవారు ఈటీవీ విన్ లో అయితే వీక్షించి ఎంజాయ్ చేయవచ్చు. ఇక ఈ చిత్రాన్ని మెగా డాటర్ నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ బ్యానర్ పై నిర్మించి తీసుకొచ్చారు.





## ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండ్లను తింటే షుగర్ వచ్చే ప్రమాదం

ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండ్లను తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఖాళీ కడుపుతో అరటి పండ్లు తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందవు. పరగడుపున అరటి పండ్లు తింటే షుగర్ లెవల్స్ సడెన్‌గా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి, షుగర్ వస్తుందనేవారికి సమస్యగా ఉంటుంది. జీర్ణక్రియ మందగిస్తుంది. బరువును పెంచుతుంది. ఒకవేళ ఉదయాన్నే అరటి పండ్లను తినాలనిపిస్తే ఓట్స్, యాపిల్స్, నట్స్, హోల్ గ్రెయిన్స్ కలిపి తినడం మంచిది.



## మంత్రి సంధ్యారాణికి తృటిలో తప్పిన ప్రమాదం

ఆంధ్రప్రదేశ్ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి పెనుప్రమాదం తప్పింది. గురువారం ఉదయం మంత్రి సంధ్యారాణి విజయనగరం జిల్లా మెంటాడ మండలం పర్యటనకు వెళ్తున్నారు. ఈ క్రమంలో రామభద్రపురంలో ఆరికతోట వద్ద మంత్రి కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ వాహనం టైరు ఒక్కసారిగా పేలిపోయింది. అదుపుతప్పిన కారు.. ఎదురుగా వస్తున్న మినీ వ్యాన్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు భద్రతా సిబ్బందితోపాటు, వ్యాన్‌లో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. అయితే ప్రమాదానికి గురైన వాహనం వెనుకే మంత్రి ప్రయాణిస్తున్న కారు ఉన్నది. ఈ ప్రమాదం నుంచి సంధ్యారాణి తప్పించుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, మంత్రి సంధ్యారాణి దగ్గరుండి ప్రమాదంలో గాయపడినవారిని అంబులెన్స్‌లో ఎక్కించి దవాఖానకు తరలించారు.




## ఐఫోన్‌ను అత్యధికంగా కొనేది ఈ దేశంలోనే

యాపిల్ రూపొందిస్తున్న ఐఫోన్‌ను జపనీయులు ఎక్కువగా కొంటున్నట్లు ఓ సర్వేలో తేలింది. ఆ దేశంలో 59 % మంది దీనిని వాడుతున్నారు. ఆ తర్వాత కెనడా (56%), ఆస్ట్రేలియా (53%), అమెరికా (51%), యూకే (48%), ఇటలీ (30%), స్పెయిన్ (29%), చైనా (21%), మెక్సికో (20%), ఉన్నాయి. కాగా ఇండియాలో 5 శాతం మంది మాత్రమే ఐఫోన్ ఉపయోగిస్తున్నారు. 19 % మంది సామ్‌సంగ్, 76 % మంది ఇతర ఫోన్లు వాడుతున్నారు. మీ ఫోన్ ఏదో కామెంట్ చేయండి.

# ఏఆర్ఎమ్ రివ్యూ

హీరో టోవినో థామస్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫాంటసీ ప్రాజెక్ట్“ఏఆర్ఎమ్” తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. టోవినో థామస్ 50మైల్ స్టోన్ మూవీగా వస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి, ఐశ్వర్య రాజేష్, సురభి లక్ష్మి హీరోయిన్స్ గా నటించారు. డెబ్యుటెంట్ జితిన్ లాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ జకారియా థామస్‌తో కలిసి మ్యాజిక్ ఫ్రేమ్స్, UGM మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై లిస్టిన్ స్టీఫెన్ నిర్మించగా విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ తో ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్ గా విడుదల చేస్తున్న “ఏఆర్ఎమ్” సెప్టెంబర్ 12న విడుదల అయింది. అయితే ఈ సినిమా ఎలా ఉంది? అనేది ఇప్పుడు మనం రివ్యూలో చూద్దాం పదండి.

కథ: అజయన్ (టోవినో థామస్ 3) ఓ రేడియో మెకానిక్. చియోతి కావు అనే ఊరిలో అతని తాత మణియన్ (టోవినో థామస్ 2) దొంగ కావడంతో అజయన్ ను ఎవరూ గౌరవించరు సరికదా అన్ని విషయాల్లో అవమానిస్తూ ఉంటారు. ఊరిలో ఏ దొంగతనం జరిగినా పోలీసులు అజయ్ ఇంటికి వచ్చి అరెస్ట్ చేసి తీసుకుపోతూ ఉంటారు. అయితే ఊరి ప్రజలు తమను గౌరవంగా చూడాలని అజయన్ తల్లి (రోహిణి) కలలు కంటూ ఉంటుంది. ఇక ఏడాదికి ఒకసారి జరిగే ఆ ఊరి ఉత్సవాలను డాక్యుమెంటరీగా చేయడానికి రాజవంశస్థుడు సుదేవ్ వర్మ (హరీష్ ఉత్తమన్) ఊరికి ఒక ప్లాన్ తో వస్తాడు. నిజానికి 1900ల కాలంలో కేరళలోని హరిపురం అనే ప్రాంతంలో తన రాజ్యాన్ని కాపాడిన కేలు (టోవినో థామస్ 1) ధైర్య సాహసాలను మెచ్చి ఎడక్కల్ మహారాజు బహుమతిగా ఒక మహిమాన్వితమైన శ్రీభూతి దీపం (అమ్మవారి విగ్రహం) ఇస్తాడు. అది అజయన్ ఊరిలో ఉండగా దానికే ఉత్సవాలు జరుపుతూ ఉంటారు. సరిగ్గా ఆ ఉత్సవాల ముందు అమ్మవారి విగ్రహం ఒకరు దొంగిలిస్తారు. ఆ దొంగతనం అజయ్ మీదకు తోసివేసే ప్రయత్నం చేస్తే అప్పుడు అజయ్ ఏం చేశాడు? నిజమైన విగ్రహం ఎక్కడ ఉంది? ఆ విగ్రహం కోసం మణియన్, కేలు ఏం చేశారు? లక్ష్మి(కృతి శెట్టి)తో అజయ్ ప్రేమకథ ఏమిటి? అతను ప్రేమించిన లక్ష్మి(కృతి శెట్టి) ఎందుకు దూరం అయింది? చివరికి ఆమెను చేరుకున్నాడా? లేదా? ఈ మొత్తం కథలో సురేష్(బాసిల్ జోసెఫ్) పాత్ర




ఏమిటీ అనేది తెలియాలి అంటే సినిమా మొత్తాన్ని బిగ్ స్క్రీన్ మీద చూడాల్సిందే.

విశ్లేషణ: ఈ సినిమా మొదలైనప్పుడు కథ చూస్తే కనుక ఏదో నడుస్తుందిలే అనిపిస్తుంది. ముందుగా పరిచయమైన ఒక యోధుడిగా టోవినో థామస్ చేసే యాక్షన్ భలే అనిపిస్తుంది. అయితే తర్వాత మహారాజు అమ్మవారి విగ్రహం ఇవ్వడం మొదటి టోవినో థామస్ పాత్ర మరణించడం వెంట వెంటనే జరిగిపోయి ప్రస్తుత కాలానికి కథ చేరుకుంటుంది. ఇక ప్రస్తుత కాలానికి వచ్చిన తర్వాత జరిగే సన్నివేశాలు గతంలో మనం కొన్ని సినిమాల్లో చూసినట్లే అనిపించినా కేరళ నేపథ్యం కాస్త కొత్తగా అనిపిస్తుంది. ఏదో అద్భుతం అనిపించే మూమెంట్స్ లేకపోయినా భలే సాగుతోంది అనిపించేలా స్క్రీన్ ప్లే తో మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశాడు డైరెక్టర్. నిజానికి ఈ సినిమాలో మూడు పాత్రలు. ఒకటి యోధుడి పాత్ర అయితే మరొకటి దొంగ పాత్ర ఇంకొకటి ఆ దొంగ మనవడిగా ఆ దొంగ ముద్ర పడకుండా తన తల్లి బాధపడకుండా ప్రేమించిన అమ్మాయిని దక్కించుకోవడానికి ప్రయత్నించే కుర్రాడు పాత్ర. కథ అద్భుతం అని చెప్పలేం కానీ నాన్ లినియర్ స్క్రీన్ ప్లే ని నమ్ముకుని ప్రేక్షకులను ఎంగేజ్ చేసే ప్రయత్నం చేశారు. నిజానికి దీనిని ఒక కుటుంబ తరతరాల కథగా చూపించినట్లు అనిపించింది కానీ ఇండైరెక్టుగా అప్పటి నుంచి ఇప్పటివరకు సాగుతున్న కుల వివక్షను అండర్ లైన్ గా చూపించిన ఫీలింగ్ కలుగుతుంది. కథ మూడు తరాలకు చెందిన కథ అయినా సినిమా మొత్తం పీరియాడిక్ వేలోనే సాగుతుంది. సినిమాలో విగ్రహం కోసం వెతుకుతున్న సమయంలో మనకు కొన్ని తెలుగు సినిమాలు జ్ఞప్తికి వచ్చినా ఇది మలయాళ ప్రేక్షకుల కోసం రాసుకున్న సినిమా కాబట్టి వాళ్ళను అలరించే లాగానే ఉంది అనిపించింది. ఎందుకంటే ఇప్పటివరకు దాదాపుగా మలయాళం లో ఎంత బడ్జెట్లో, ఇలాంటి యాక్షన్ బ్యాక్ డ్రాప్ అది కూడా పీరియాడిక్ సినిమాలు చేయలేదు. ఒకరకంగా ఇది వాళ్లకు బాహుబలి లాంటి సినిమా అని చెప్పొచ్చు. నిజానికి స్క్రీన్ మీద అలాగే కనిపించింది. అయితే ఈ సినిమా తెలుగు వారికి కనెక్ట్ అయ్యే అవకాశాలు కాస్త తక్కువే కానీ టెక్నికల్ గా చూసుకుంటే మాత్రం ఒక మంచి సినిమా అని చెప్పొచ్చు. ఇక నటీనటుల విషయానికి వస్తే సినిమాలో టోవినో థామస్ మూడు పాత్రలలో అద్భుతంగా నటించాడు. ముఖ్యంగా ఆ పాత్రల మధ్య వేరియేషన్ చూపించిన విధానం ఆకట్టుకునేలా ఉంది. యాక్షన్ సన్నివేశాలతో పాటు ప్రేమ సన్నివేశాల్లో కూడా జీవించాడు.

ఈ సినిమాకి ప్రధానమైన ఆకర్షణలలో టోవినో థామస్ ముందు వరుసలో ఉంటాడు. లక్ష్మీ అనే పెద్దింటి అమ్మాయి పాత్రలకు కృతి శెట్టి అందంగా కనిపించింది. తన పాత్ర పరిధికి తగ్గట్టు ఆమె ఆకట్టుకుంది. ఇక ఐశ్వర్య రాజేష్ పాత్ర చాలా పరిమితం. ఇక సురభి లక్ష్మీ నటన చాలా న్యాచురల్ గా ఉంది రోహిణి కూడా నాచురల్ ఆర్టిస్ట్ అని ప్రూవ్ చేసుకుంది. ఇక బాసిల్ జోసెఫ్ కనిపించింది కొంతసేపైనా ఉన్నంతలో నవ్వించాడు. టెక్నికల్ టీం విషయానికి వస్తే ఈ సినిమాకి ప్రధానంగా చెప్పకోవాల్సింది బ్యాక్ గ్రౌండ్ స్కోర్. సినిమాలో పాటలు కొన్ని వినసొంపుగానే ఉన్న బ్యాక్గ్రౌండ్ స్కోర్ తో మాత్రం ఇరగదీసేసాడు డిబూ థామస్. ఇక కెమెరా వర్క్ కూడా అత్యద్భుతంగా ఉంది. అడవిలో అత్యధిక భాగం నడిచిన ఈ సినిమాను చాలా అద్భుతంగా తెర మీదకు తీసుకువచ్చే ప్రయత్నంలో కెమెరా పనితనం కనిపించింది.



# మౌనీ రాయ్ అందాలు

నాగిని సీరియల్‌తో తెలుగు ప్రేక్షులకు దగ్గరైంది మౌనిరాయ్. స్మాల్ స్క్రీన్ నుంచి వచ్చిన ఈ బ్యూటీ.. ఇప్పుడు వెండితెరపైనా మెరుస్తోంది. తుమ్ బిన్2, గోల్డ్ చిత్రాలతో పాటు కేజీఎఫ్‌లో ఐటెం సాంగ్‌లో నటించి అందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమాలలో హాట్ ఫోటోలతో అదరగొడుతోంది. లేటెస్ట్‌గా విదేశాల్లో పొట్టి దుస్తుల్లో కనిపించి కనువిందు చేసింది.మౌనీ రాయ్.. నాగినీ సీరియల్‌లో టైటిల్ పాత్రలో కనిపించి అభిమానులను ఫిదా చేసింది. అంతకు ముందు ‘క్యూ కీ కభీ సాస్ భీ బహు థీ’ సీరియల్‌లో నటించినా రాని గుర్తింపు నాగిని సీరియల్‌తో వచ్చింది. అటు సీరియల్స్ చేస్తూనే సినిమాల వైపు తన దృష్టి మరల్చి అక్కడ సత్తా చూపెడుతోంది.నాగిని సీరియల్‌తో తెలుగు ప్రేక్షులకు దగ్గరైంది మౌనిరాయ్. స్మాల్ స్క్రీన్ నుంచి వచ్చిన ఈ బ్యూటీ.. ఇప్పుడు వెండితెరపైనా మెరుస్తోంది. తుమ్ బిన్2, గోల్డ్ చిత్రాలతో పాటు కేజీఎఫ్‌లో ఐటెం సాంగ్‌లో నటించి అందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమాలలో హాట్ ఫోటోలతో అదరగొడుతోంది.అప్పట్లో ఈ భామ తొలిసారి కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొంది. అక్కడ తొలిసారి రెడ్ కార్పెట్ పై యెల్లో మరియు బ్లాక్ డ్రెస్‌లో కనిపించి అందరి దృష్టిని ఆకర్టించింది. దీనికి సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో అప్పట్లో వైరల్ అయ్యాయి.




## ఘోర రోడ్డు ప్రమాదం.. మూడేళ్ల చిన్నారి సహా ఐదుగురు మృతి

తమిళనాడు రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చిదంబరం వద్ద ఓ లారీ.. ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైలాడుతురైకి చెందిన 56 ఏళ్ల మహ్మద్ అన్వర్ తన కుటుంబంతో కలిసి చెన్నైలోని తమ బంధువులను కలిసేందుకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పి ముట్లూరు వంతెనపై వీరు ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న లారీ అదుపుతప్పి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి సహా మొత్తం ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను మహ్మద్ అన్వర్, యాసర్ అరాఫత్, ఇద్దరు మహిళలు హాజీరా బేగం, హరాఫత్నీషా, మూడేళ్ల బాలుడు అబ్నాన్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటన అనంతరం లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సీజేఐ ఇంట గణపతి పూజ.. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న ప్రధాని మోదీ

దేశ వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సామాన్యులతో పాటు ప్రముఖులు కూడా గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తమ ఇళ్లలో ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నివాసంలోనూ గణపతి పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇక ఈ పూజలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. తమ నివాసానికి వచ్చిన ప్రధానికి సీజేఐ దంపతులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ సంప్రదాయాన్ని అనుసరించారు. మహారాష్ట్ర సంప్రదాయ టోపీ, కుర్తాపైజామా ధరించి పూజలో పాల్గొన్నారు. ఈ పూజకు సంబంధించిన ఫొటోను మోదీ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. విఘ్నేశ్వరుడు మనందరికీ ఆనందం, శ్రేయస్సు, ఆరోగ్యాన్ని అనుగ్రహించాలని ప్రార్థించినట్లు తెలిపారు.



## 'వాట్సాప్'కు వచ్చిన లింక్ క్లిక్ చేస్తే రూ.13.26 కోట్లు మాయం

హైదరాబాద్‌కు చెందిన ఓ వృద్ధుడి నుంచి సైబర్ నేరస్థులు ఏకంగా రూ.13.26 కోట్లను కొల్లగొట్టారు. ఒకే బాధితుడు ఇంత స్థాయిలో మోసపోవడం దేశంలోనే ఇదే మొదటిదని పోలీసులు చెబుతున్నారు. విశ్రాంత ఉద్యోగి వాట్సాప్‌కు ఆన్‌లైన్ స్టాక్ బ్రోకింగ్ చిట్కాల పేరిట మెసేజ్ వచ్చింది. గతంలో షేర్లలో లాభాలు గడించిన అనుభవమున్న ఆయన వారి ఉచ్చులో చిక్కుకొని పై మొత్తం నగదు బదిలీ చేశాడు. ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో మోసపోయినట్లు గ్రహించాడు.